పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు

బెల్లంపల్లి, జూన్ 24 : బెల్లంపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. లోతట్టు ప్రాంతాలైన 2, 11, 19, 27వ వార్డుల్లో సోమవారం ఆమె పర్యటించారు. 2వ వార్డులో డ్రైనేజీలో వర్షపునీటితో పాటు, చెత్తాచెదారం చేరి రోడ్లపై ప్రవహిస్తుండడంతో పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. 27వ వార్డులో పెద్ద మురుగుకాలువలోని చెత్తను జేసీబీతో పూడికతీత పనులు చేయించారు. 19వ వార్డులో త్వరలో ప్రారంభయమ్యే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. 11వ వార్డు పరిధిలోని గొంతెమ్మ గుట్ట వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ సందీప్, కౌన్సిలర్లు అఫ్సర్, నాయకులు తడక రవి, దెబ్బటి రమేశ్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

తాండూర్, జూన్ 24 : పేదల భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సహేరాబాను డిమాండ్ చేశారు. తాండూర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం భూ బాధితులతో కలిసి ఆమె మాట్లాడారు. తాండూర్ మండలం అంకెపల్లి శివారులోని 81,82,83,84,85 సర్వే నంబర్లలోని 13 ఎకరాల భూమిని చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్ అనుచరులమని చెప్పుకుటున్న మందమర్రి పట్టాణానికి చెందిన బండి సదానందం యాదవ్, జక్కుల రాజన్న ఆక్రమించుకున్నారన్నారు. కౌలుదారులైన ఎండీ రషీద్, వారి కొడుకులను బెదిరించారని ఆరోపించారు. ఈ భూమి పట్టాదారు ఎండీ లాల్‌బీ భర్త ఇటీవల మృతిచెందాడని, ఆమె మంచిర్యాలలో ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ భూమిపై కన్నేసిన సదానందం, రాజన్న.. కౌలుదారులను బెదిరించి, కొంత భూమిలో పత్తి విత్తనాలు పెట్టారన్నారు. బాధిత మహిళ జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితిని ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ విషయమై తాండూర్‌కు వచ్చి బాధితులతో మానవ హక్కుల సంఘం తరపున స్థానిక సీఐ, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిట్లు తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలనికోరారు.

సబ్ స్టేషన్ భూమి పరిశీలన

భీమారం, జూన్ 24 : మండలంలోని బూర్గుపల్లి శివారులో గతేడాది 33 కేవీ సబ్ స్టేషన్‌కు నిధులు మంజూరవగా, నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమిని సోమవారం మంచిర్యాల ఎస్ఈ శ్రీనివాస్ పరిశీలించారు. సర్వే నంబర్ 466లో ఎకరం భూమి గతంలోనే కేటాయించినట్లు అధికారులు తెలిపారు. టెండర్ల పిలిచేందుకు హద్దులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారి వెంట చెన్నూర్ ఏడీ రవికుమార్, భీమారం ఏఈ కుమారస్వామి, సర్వేయర్ నాగరాజు, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ దుర్గం మల్లేశ్, నాయకులు కొక్కుల నరేశ్, పెద్దల బాపు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నస్పూర్, జూన్ 24 : బెల్లంపల్లి మున్సిపల్ పట్టణ ప్రగతి హరితహారం కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. పట్టణ ప్రగతి, హరితహారం, పార్కు శుభ్రం చేసేందుకు 15 మంది మహిళా కార్మికులు ఐదేండ్లుగా పనులు చేస్తున్నారన్నారు. వీరికి వేతనాలు చెల్లించడం లేదని, ఈ ఏడాది మున్సిపాల్ కమిషనర్ విధుల నుంచి తొలగించారని పేరొకన్నారు. రాధ, భాగ్య, రేణుక, శారద, లక్ష్మణ్, నీల, రమక్క, వనజ, గంగ తదతరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటించాలి

బెల్లంపల్లి, జూన్ 24 : 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించాలని డీఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. ఈ మేరకు సోమవారం బెల్లంపల్లి శాఖ కాళోజీ గ్రంథాలయం ఎదుట అభ్యర్థి ప్రతినిధులు ఇప్ప రాజేంద్రప్రసాద్, పురంశెట్టి నరేశ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలతో ప్రస్తుత డీఎస్సీతో జత చేయాలని కోరారు. పరీక్షా షెడ్యూల్‌ను కూడా పొడిగించాలన్నారు.

ప్రీ ప్రైమరీ విద్య బలోపేతం చేయాలి

పెంచికల్ పేట్, జూన్ 24 : ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఐసీడీఎస్ సిర్పూర్ ప్రాజెక్ట్ అధికారి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని చేడువాయి రైతు వేదికలో సోమవారం మహిళా విత్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ నూతన విద్యా విధానంపై అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. సూపర్‌వైజర్ హసీనా, ట్రైనర్ కరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కన్నెపల్లి, జూన్ 24 : కన్నెపల్లి మండలం జన్కాపూర్ రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు సీడీపీవో ఉమాదేవి నూతన పాఠ్య ప్రణాళిక బోధన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఇందిరా, రమాదేవి, సృజన, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

మంచిర్యాలటౌన్, జూన్ 24 : జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ శ్రావణ్‌కుమార్ సూచించారు. మంచిర్యాల పట్టణంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో మొత్తం ఐదుగురు దరఖాస్తులు అందించారు. విద్యుత్ శాఖ అధికారులు ఆయా మండల విద్యుత్ కార్యాలయాలు, సబ్‌స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని, సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్జీటీల నిరసన

దండేపల్లి, జూన్ 24 : ప్రమోషన్లలో తమకు జరిగిన అన్యాయంపై మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలు సోమవారం దండేపల్లి ఎమ్మార్వీ ఎదుట నిరసన చేపట్టారు. 25 ఏండ్లు పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న తమకు ప్రమోషన్లు లభించలేదన్నారు. వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలు తమ సంఘాల నుంచి బయటకు వచ్చి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు పెంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీలు వైద్య సుజాత, రంజిత్, సంపత్, కమలాకర్, శేషయ్య, పారిజాత, వందన, కవిత, సుజాత, మంజుల, శ్రీలత, శ్రీనివాస్, సరిత, రమాదేవి ఉన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

రామకృష్ణాపూర్, జూన్ 24 : రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచిత నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, పౌచ్‌లు అందజేశారు. అధ్యక్షుడు శేఖర్‌బాబు పంపిణీ చేశారు. రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఏర్పడి ఏడేండ్లు పూర్తైన సందర్భంగా విద్యార్థులకు అవసరమైన ఏడు రకాల స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సభ్యులు సప్ప శ్రీనివాస్, రాజ్‌కుమార్, కొల్లి రాజు, సతీశ్ రామ్, శ్రీధర్, అక్కపల్లి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

మందమర్రి, జూన్ 24 : మందమర్రి మున్సిపాలిటీలో పాలకవర్గ ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని సాధన జేఏసీ సభ్యులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. పాలకవర్గం లేక మున్సిపాలిటీలో పాలన అస్తవ్యస్థంగా మారిందన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. జేఏసీ సభ్యులు గుడికందుల రమేశ్, మేసినేని అరుణ్, కస్తూరి శ్రీనాథ్, తిరుపతి, ఎండీ ముజాహిద్, పాలమాకుల భీంసేన్, ముడారపు శేఖర్, సోనాల్‌శర్మ, గంట రాకేశ్, కాసర్ల రంజిత్ పాల్గొన్నారు.

కొబ్బరి సాగుపై నేడు అవగాహన

పెంచికల్ పేట్, జూన్ 24 : ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు కొబ్బరి సాగుపై అవగాహన కల్పించనున్నట్లు ఏడీఏ రాజుల నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్తలు హాజరవుతారని, మండలంలోని రైతులు, ప్రజా ప్రతినిధులు రావాలని సూచించారు.

ఊర చెరువు హద్దుల ఏర్పాటు

జన్నారం, జూన్ 24 : మండలంలో కిష్టాపూర్ ఊర చెరువు కబ్జాకు గురైందని మత్స్యకారులు, రైతులు చేపట్టిన నిరసనకు స్పందించి.. వెవెన్యూ, నీటిపారు దళ శాఖ ఆధ్వర్యంలో డీఈ వెంకటేశ్ జాయింట్ సర్వే నిర్వహించారు. ముందుగా చెరువు చుట్టూ ఎఫ్‌టీఎల్ సర్వే చేపట్టి, హద్దురాళ్లు వేయించారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 24 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, ఆర్డీవోలు రాములు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి, మంచిర్యాల, కాసిపేట, దండేపల్లి, హాజీపూర్ తదితర మండలాల నుంచి ప్రజలు వచ్చి దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 50 దరఖాస్తులు వచ్చాయని, క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ ఇప్పించండి..

మంచిర్యాల అర్బన్, జూన్ 24 : తలసేమియా, సికిల్‌సేల్, హిమోఫిలియా బాధితులందరికీ సదరం సర్టిఫికెట్ ఇప్పించేలా కృషి చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్.. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వికలాంగుల సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం జీవో ఎం ఎస్ నంబర్ 5, జూన్ 13, 2018 జీవో విడుదల చేసిందని రంజిత్ కుమార్ అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలిపారు. ఎన్నో వినతి పత్రాలతో ప్రజావాణిలో అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. దీనిపై మానవ హక్కుల కమిషనర్ తెలంగాణ ప్రభుత్వంపై ఫిటిషన్ దాఖలు చేయగా, మానవ హక్కుల కమిషన్ జస్టిస్ చంద్రయ్య జోక్యంతో బాధితులకు వికలాంగుల సదరం సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్, విధివిధానాలు తయారు చేసిట్లు తెలిపారు. అయినా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

నస్పూర్ : ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

'మిషన్ పరివర్తన' సమర్థవంతంగా నిర్వహించాలి

నస్పూర్, జూన్ 24 : జిల్లాలో మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను నిరోధించడంలో భాగంగా మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, అబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి నంద గోపాల్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చందన, డీఈవో యాదయ్య, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, డీపీవో వెంకటేశ్వర్‌రావు, డీఆర్డీవో కిషన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, డీఎంహెచ్‌వో అనిత, రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులు మత్తు పదార్థాలు గంజాయి వినియోగిచడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. అసాధారణ ప్రవర్తన కలిగిన విద్యార్థులను గుర్తించి, కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ సంబంధిత విషయాలపై చికిత్స కోసం వచ్చిన వ్యక్తులను గుర్తించి, వారి నుంచి పూర్తి సమాచారాన్ని పొందేందుకు ఆరోగ్య శాఖ ముఖ్య పాత్ర పోషించాలన్నారు. 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో మరమ్మతులు పూర్తిచేయాలి

ఉట్నూర్, జూన్ 24 : ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మతులను త్వరితగతిన పూర్తిచేయాలని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా అన్నారు. ఉట్నూర్‌లోని స్థానిక పీవో క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమశాఖ అధికారులు, ఏటీడీవోలు, ఏసీఎంవోలు, జీసీడీవోలు, క్రీడాధికారులు, పీఎంఆర్‌సీ సిబ్బందితో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమైనందున మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పనులోల నాణ్యత తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆశ్రమాలకు వచ్చే సరుకులు నాణ్యతగా ఉండాలన్నారు. జీసీడీవోలు తప్పనిసరిగా వారంలో ఒకరోజైనా రాత్రుళ్లు సందర్శించి, అక్కడే నిద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో డీడీలు దిలీప్ కుమార్, గంగారాం, జీసీడీవోలు రామానందం, అదనపు డీఎంహెచ్‌లో మనోహర్, ఏసీఎంవోలు జగన్, ఉద్దవ్, రాజమౌళి, శివాజీ, క్రీడాధికారి పార్థసారథి, మీనారెడ్డి, జీసీడీవోల చాయ, శకుంతల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీవో ఖుష్బు గుప్తా

అక్రమ ఇసుకపై ప్రశ్నిస్తే దాడి

పోలీసులకు బాధితుల ఫిర్యాదు

చింతలమానేపల్లి, జూన్ 24 : రుద్రాపూర్ గ్రామ శివారులోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండడంపై ప్రశ్నించినందుకు తమపై దాడిచేశారని దుర్గం సుగుణాకర్, మోర్లె బాపురావు, కొట్రంగి శ్రీనివాస్, పెరుగు లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆరుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గ్రామ సమీపంలోని వాగు నుంచి ఆదివారం రాత్రి జేసీబీ సాయంతో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయాన్ని గ్రామానికి చెందిన దుర్గం సుగుణాకర్, మోర్లె బాపురావు, కొట్రంగి శ్రీనివాస్, పెరుగు లక్ష్మణ్ పోలీసులకు తెలిపారు. వారు స్పందించకపోడంతో డయల్ 100కు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడికి వెళ్లిన పోలీసులు.. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇసుక తవ్వకాలు ఎక్కడ జరుపుతున్నారని డ్రైవర్లను పోలీసులు ప్రశ్నించారు. పోలీసులతో కలిసి ఫిర్యాదు చేసిన నలుగురు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామ శివారులోకి వెళ్లగానే ఇసుక తరలిస్తున్న వ్యక్తులు దాడిచేశారు. నలుగురి మొబైల్ ఫోన్లు లాక్కొని, వాగులో పడేశారు. ఈ మేరకు నలుగురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గంగాపూర్ గ్రామానికి చెందిన డోకె శ్రీనివాస్, రుద్రాపూర్ గ్రామానికి చెందిన కవ్వాల సాగర్, కవ్వాల సందీప్, కవ్వాల వినోద్, కుదురుపాక తిరుపతి, లెండుగురే సాంగ్దేవ్ అనుచరులతో కలిసి పోలీసుల ముందే కులం పేరుతో దూషించారని, చంపుతామని బెదిరించారని దుర్గం సుగుణాకర్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఆ ఆరుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, దర్యాపుత చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు

మంచిర్యాలలోని ఫ్లైఓవర్‌పై పడుకున్న మందుబాబు

మద్యం మత్తులో హల్ చల్..

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ మందుబాబు హల్‌చల్ సృష్టించాడు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో బెల్లంపల్లి చౌరస్తాలోని రోడ్డుపై పడుకొని రాకపోకలకు అంతరాయం కలిగించాడు. పోలీసులు అతడిని అక్కడి నుంచి పంపించి వేయగా, మంచిర్యాల-చెన్నూర్ మార్గంలో ఉన్న ఫ్లై ఓవర్‌పైకి చేరుకున్నాడు. వర్షం పడుతున్నా నడి రోడ్డుపై పడుకోగా, వాహనదారులు కలగజేసుకొని ఆ తాగుబోతును లేపి పంపించేశారు.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మంచిర్యాల

డైరెక్టర్ నియామకం

మందమర్రి రూరల్, జూన్ 24 : మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన సిద్ధం జనార్దన్‌ను నియమిస్తూ సోమవారం ఆ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌కు మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నియామక ఉత్తర్వులను అందజేశారు.

'మోడల్' విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూన్ 24 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో అదీబా తెహ్రీమ్, ఎం శ్రీహర్షిత, దుర్గం విద్య రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఎంపీసీ విద్యార్థులు అదీబా తెహ్రీమ్ 470కి 466 మార్కులతో రాష్ట్రస్థాయి 4వ, శ్రీహర్షిత 461 మార్కులతో 8వ, బైపీసీలో దుర్గం విద్య 440కి 430 మార్కులతో 9వ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

కొసాగుతున్న కౌన్సెలింగ్

బెల్లంపల్లి, జూన్ 24 : బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్‌లైన్ కేంద్రంలో పాలీసెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. సోమవారం మూడోరోజు 325 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారి ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారులు పరిశీలించారు. విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలు, కోర్సుల ప్రాధాన్యతను అధికారులు విద్యార్థులకు వివరించారు. కౌన్సెలింగ్‌కు వచ్చే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కౌన్సెలింగ్ కేంద్రం కో-ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన, జూన్ 24 : మండలం కేంద్రంలోని నేషనల్ హైవేకు ఇరువైపులా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నేషనల్ హైవే పీడీకి సోమవారం వినతిపత్రం అందించినట్లు రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోష్ తెలిపారు. మండల కేంద్రంలో అప్రోచ్ రోడ్లకు బీటీ వేయడం, బస్ షెల్టర్లు నిర్మించడం, అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైనేజీలు పూర్తి చేయడం, అండర్‌పాస్ లలో నీరు నిల్వ ఉండకుడా చర్యలు తీసుకోవాలని కోరారు. పుంజుమేరగూడ, రెబ్బెన, దేవులగూడ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయటం గుర్తించి, గంగాపూర్ కమాన్ అర్చ్‌కు నష్టపరిహారం చెల్లించి తొలగించాలన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

పోలీసులంటే భయం వీడండి

- ఆస్నాద్‌లో నైట్ హాల్ట్ చేసిన సీపీ శ్రీనివాస్

చెన్నూర్ రూరల్, జూన్ 24 : పోలీసులంటే ప్రజలు భయాన్ని వీడాలని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. పోలీసులు ప్రజల రక్షణ, భద్రత కోసం పనిచేస్తున్నారని భరోసా కల్పించేందుకు, అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకు రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వారీగా గ్రామాలోల పోలీస్ నైట్ హాల్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ మండలంలోని ఆస్నాద్‌లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, చెన్నూర్ సీఐ రవీందర్, ఎస్ఐలు శ్వేత, వెంకటేశ్వర్లు సిబ్బందితో గ్రామంలో నైట్ హాల్ట్ చేశారు. మూఢనమ్మకాల నిర్మూలన, అడవుల సంరక్షణ, సైబర్ క్రైం, కలప స్మగ్లింగ్, సీసీ కెమెరాల పనితీరు, ట్రాఫిక్ నింబంధనలు, నాటుసారా, నకిలీ పత్తి విత్తనాల వల్ల కలిగే నష్టాలతో పాటు, పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు షీ టీంపై అవగాహన కల్పించారు.

యూరియా కిరాయి రైతుల పైనే

చింతలమానేపల్లి, జూన్ 26 : చింతలమానేపల్లి డీసీఎంఎస్ కేంద్రంలో సబ్సిడీ యూరియా బస్తాపై కిరాయి పేరిట రూ.40 వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఇక్కడికి 1300 బస్తాల సబ్సిడీ యూరియా రాగా, ఇన్‌చార్జి అలాబ్ పారరంభించారు. బస్తా రూ.266.50 బిల్లు చిట్టి, ఇచ్చి రైతుల నుంచి బస్తాకు ఏకంగా రూ.310 వసూలు చేస్తున్నారు. దీనిపై అలాబ్‌ను రైతులు ప్రశ్నించగా, ప్రభుత్వం తమకు యూరియా కిరాయి డబ్బు ఇవ్వడం లేదని, అందుకే వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై ఏడీఏ మనోహర్, ఏవో రామకృష్ణను ఫోన్‌లో వివరణ కోరగా, సబ్సిడీ యూరియా బస్తాల లారీ కిరాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతోనే రూ.305కు ఇస్తున్నట్లు వెల్లడించారు. అంతకంటే అధికంగా రైతుల నుంచి వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

యూరియా కోసం వచ్చిన రైతులు

'కారుణ్య' పత్రాల అందజేత

శ్రీరాంపూర్, జూన్ 24 : సింగరేణి భవిష్యత్ నూతన ఉద్యోగులపైనే ఉన్నదని శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. జీఎం ఆఫీస్‌లో సోమవాం 102 మంది యువకులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దక్షిణ భారత దేశంలోనే సింగరేణి తలమానికంగా ఉందన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరే యువ కార్మికులు తేలికపాటి జాబ్ కోసం ఎదురుచూడరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఎస్‌వోటూ జీఎం పురుషోత్తంరెడ్డి, డీవైజీఎం అరవిందరావు, పీఎం రాజేశ్వర్, సీనియర్ పీవో కాంతారావు, సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాలి

శ్రీరాంపూర్, జూన్ 24 : ప్రతీ ఉద్యోగి ఐటీ రిటర్న్స్ దాఖలు చేసేలా అధికారులు అవగాహన కల్పించాలని కార్పొరేట్ నుంచి అధికారులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఉద్యోగులు ఎవరి ప్రలోభాలకూ లోనుకాకుండా ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాలని సూచించారు. సరైన ధ్రువపత్రాలు అందించాలన్నారు. కాంట్రాక్టు వాహనాల మంత్లీ బిల్లులను చెల్లించడంపై ఉద్యోగులందరికీ ఐటీ డిపార్ట్‌మెంట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డీవైపీఎం రాజేశ్వర్, దేవేందర్‌రెడ్డి, పీ రాజు, సీనియర్ పీవో కాంతారావు, పాల్ సృజన్, సంతన్, గౌస్ పాషా, అజ్మీరా రమేశ్,ఆఫీసర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

బెల్లంపల్లి, జూన్ 24 : లేబర్ కార్డు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించాలని కౌన్సిలర్ అఫ్సర్ కోరారు. ఈ మేరకు కార్మిక సహాయ అధికారిణి సుకన్యకు ఆయన వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని రెండోవార్డులో రోజు వారీ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నందున వార్డు పరిధిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని విన్నవించారు. అర్హులందరూ లేబర్ కార్డు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భూమి కేటాయింపు

భీమారం, జూన్ 24 : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులు సర్వే చేసి, భూమి కేటాయించినట్లు